TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 02 | సంచిక: 68 | 21-07-2026 మంగళవారం | పేజీలు: 08 | వెల: 3/-


## కొత్త లుక్ సన్నాహాలు



08






## రాహుల్ 56 ఏండ్ల యువకుడు

**పార్లమెంటులో ప్రధాని మోదీ చురకలు**
**వర్షా కాల సమావేశాలు ఫలవంతంగా సాగాలని ఆకాంక్ష**
**విక్రమ్-1' విజయంపై స్కైరూట్ బృందానికి అభినందనలు**
**28 ఏళ్ల యువ ఆవిష్కర్తల ప్రతిభకు ప్రధాని ప్రశంసలు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. వర్షాకాలం మాదిరిగానే వర్షాకాల సమావేశాలు కూడా చురుగ్గా, ఫలవంతంగా సాగితేనే దేశానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులకు మిగతా 2లో..



## చలో పార్లమెంట్ ఉద్రిక్తం..

**నిరసనకారులపై లాఠీఛార్జి**
**నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్**
**బారికేడ్లు దాటేందుకు యత్నించిన ఆందోళనకారులు..**
**భాష్పవాయువు ప్రయోగించిన పోలీసులు**
**అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ..**
**నిరసన నేతలతో జేపీ నడ్డా చర్చలు**

02



## త్వరలో ఆర్టీసీ విలీనం!

**మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన**
**కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**ఒక్కొక్క సమస్యకూ శాశ్వత పరిష్కారం**
**సంస్థను లాభాల బాట పట్టిస్తామన్న పొన్నం**
**మూడు ప్రధాన సూత్రాలతో ముందుకు**
**ఎన్నికల అనంతరం విలీన ప్రక్రియ**
**కార్మిక సంఘాల పునరుద్ధరణపై కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ)ని బలోపేతం చేసేందుకు మరియు కార్మికుల సమస్యలను రూపుమాపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆర్టీసీలో దశాబ్దాలుగా పేరుకుపోయిన ఒక్కొక్క సమస్యను తాము చొరవ తీసుకుని పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు. సంస్థను కేవలం లాభాల కోణంలోనే కాకుండా, ప్రజలకు సేవ చేసే ఒక పవిత్రమైన సాధనంగా చూస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో ఆర్టీసీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకు యాజమాన్యం నిరంతరం మిగతా 2లో..

## అన్ని వర్గాలనూ కాంగ్రెస్ మోసం చేసింది

**పోచారం పార్టీ మార్పుపై**
**కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు**
**"బాన్సువాడలో మళ్లీ గులాబీ జెండా**
**ఎగరాల్సిన సమయం వచ్చింది"**
**కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు**
**అమలు చేయలేదని ఆరోపణ**
**సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శల వర్షం**
**రైతులకు యూరియా**
**కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్**
**కాళేశ్వరం మరమ్మతుల్లో**
**జాప్యంపై ప్రభుత్వంపై విమర్శలు**
**రిజర్వాయర్లు డెడ్ స్టోరేజ్‌లో..**
**ప్రభుత్వం 'కోల్డ్ స్టోరేజ్'లో: కేటీఆర్**
**కేసీఆర్ పాలనలో ఇచ్చిన ఉద్యోగాలపై**
**కాంగ్రెస్ ఘనత చెప్పుకుంటోందని ఆరోపణ**
**ప్రజలకు ఇచ్చిన హామీలు**
**వెంటనే అమలు చేయాలని డిమాండ్**
**తెలంగాణ కోసం ప్రాణాలైనా**
**ఇస్తామని బీఆర్ఎస్ సంకల్పం**




**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బాన్సువాడలో మరోసారి గులాబీ జెండా ఎగరేసే సమయం వచ్చిందని ఆయన అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ తరపున గెలిచి పార్టీ మారారని, ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కూడా బాగోలేదని ఆయనకు అర్థమైందన్నారు. "కుడితిలో పడిన ఎలుకలా పోచారం పరిస్థితి తయారైంది. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా ఆయన ఓడిపోవడం ఖాయం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "ఈ గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పార్టీ మారను" అని చెప్పిన పోచారం చివరకు మాట తప్పి పార్టీ మారారని ఆరోపించారు. స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు తాను ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకునే పరిస్థితి కూడా లేదని ఎద్దేవా చేశారు. పోచారం తన రాజకీయ భవిష్యత్తును మిగతా 2లో..



## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

**ఢిల్లీలో నీట్ విద్యార్థుల**
**ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్**
**కేంద్ర ప్రభుత్వ వైఖరిని**
**తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి**
**ప్రశ్నిస్తున్న యువతపై దాడులు**
**బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం**
**కేంద్ర విద్యాశాఖ మంత్రి**
**రాజీనామా చేయాలని డిమాండ్**
**విద్యార్థులకు అండగా**
**ఉంటానని స్పష్టం చేసిన రేవంత్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు మిగతా 2లో..

## దీక్ష విరమణకు మూడు షరతులు

**సోనమ్ వాంగ్‌చుక్ కీలక ప్రకటన**
**20 రోజులకు పైగా నిరాహార దీక్ష..**
**ప్రభుత్వానికి మూడు డిమాండ్లు**
**నీట్ పేపర్ లీక్‌పై బాధ్యత**
**వహించాలని కేంద్రానికి డిమాండ్**
**ఆసుపత్రిలో అక్రమ నిర్బంధమని**
**ఆరోపణ.. పార్లమెంట్**
**మార్చ్‌కు ప్రజలకు పిలుపు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** వ్యవస్థలోని వైఫల్యాలు, విద్యా రంగంలో అవినీతికి నిరసనగా 20 రోజులకు పైగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్న పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్ష విరమణకు మూడు కీలక షరతులు విధించారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరిస్తే సోమవారమే తన నిరాహార దీక్షను ముగిస్తానని ప్రకటించారు. దిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో తనను అక్రమంగా నిర్బంధించారని ఆరోపిస్తూ విడుదల చేసిన లేఖలో ఈ విషయాలను మిగతా 2లో..



## క్యూర్ పరిధిలో లక్ష గృహాల విప్లవం

**ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**నగర పేదల సొంతింటి కలకు ప్రభుత్వం శ్రీకారం**
**తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం**
**జూలై 21 నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు**
**మీసేవ, వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ ద్వారా అప్లై**
**రూ. 4060 లక్షల విలువైన స్థలం పూర్తిగా ఉచితం**
**ఆడపడుచుల పేరిటే రిజిస్ట్రేషన్**
**10 ఏళ్ల వరకు అమ్మకంపై నిషేధం**

**హైదరాబాద్, (డిడి9 వార్త):** హైదరాబాద్ మహానగర పరిధిలోని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అడుగులు వేస్తోంది. 'క్యూర్' పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నాడు సచివాలయంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రయోగాత్మకంగా, నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున మొత్తం 8 వేల ఇళ్ల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రభుత్వం అత్యంత సులభతరం చేసింది. జూలై 21వ తేదీ నుండి మిగతా 3లో..




## డయల్ యువర్ ఎమ్మెల్యేకు జనం జేజేలు

**నేరుగా ఫోన్ లైన్లోకి**
**మంత్రి కొండా సురేఖ**
**సమస్యల పరిష్కారానికి**
**అధికారులకు ఆదేశాలు**
**సీఎం ఆశయాలకు**
**అనుగుణంగా**
**నూతన కార్యక్రమం**
**జనం చెంతకు**
**చేరిన ప్రజా ప్రభుత్వం**
**లైన్లోకి వచ్చిన**
**వందలాది ఫోన్ కాల్స్**
**రెవెన్యూ, డ్రైనేజీ, పెన్షన్ల**
**సమస్యలపై వినతులు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గర కావాలనే లక్ష్యంతో సరికొత్త ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందించే క్రమంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్ధిదారులకు, పాలకులకు మధ్య ఉన్న దూరం పూర్తిగా తగ్గిపోయిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ స్వయంగా ఫోన్ కాల్స్‌లో అందుబాటులోకి వచ్చి ప్రజల నుంచి నేరుగా వినతులను స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని మిగతా 2లో..